ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది. 18.03.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రయాగరాజ్ లో జరిగిన మహాకుంభమేళ ఆవిర్భావ భారత స్ఫూర్తిని ప్రతిబింబించిందని, దేశ శక్తి సామర్థ్యాలను యావత్ ప్రపంచం చూడగలిగిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 లోని వివిధ సెక్షన్ల ప్రకారం, సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా ఓటర్ కార్డ్ ఐడిని ఆధార్ సంఖ్యతో అనుసంధానం చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది.
3. ప్రభుత్వ రంగ బ్యాంకులు 2 లక్షల 27 వేల కోట్ల రూపాయల విలువైన మాఫీ చేసిన రుణాలను వసూలు చేశాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.
4. షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ బిల్లు 2025 ను తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఈరోజు ఆమోదించింది.

**LS-PM:**

ప్రయాగరాజ్ లో జరిగిన మహా కుంభమేళ ఆవిర్భావ భారత స్ఫూర్తిని ప్రతిబింబించిందని మన దేశ శక్తి సామర్థ్యాలను యావత్ ప్రపంచం చూడగలిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం మన దేశ ప్రత్యేకత అని ఇటీవల ముగిసిన మహా కుంభమేళాలో ఇది ప్రత్యక్షంగా గోచరించిందని ప్రధానమంత్రి లోకసభలో మహాకుంభమేళపై ఒక ప్రకటన చేస్తూ చెప్పారు . ప్రపంచం యావత్తు పెను సవాళ్ళు ఎదుర్కొంటున్న ఈ తరుణంలో ఇటువంటి సమైక్యత కనబరచడం మన దేశ ఐక్యతా శక్తి అని ప్రధానమంత్రి

పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం అనే ప్రత్యేకతను మరింత సుసంపన్నం చేసేందుకు ప్రయత్నాలు కొనసాగాలని నరేంద్రమోదీ చెప్పారు.

సౌండ్ బైట్ ... నరేంద్రమోదీ

NSD

## EVE. CEC MEET-VOTER ID AADHAAR:

రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 లోని వివిధ సెక్షన్ల ప్రకారం, సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా ఓటర్ కార్డ్ సంఖ్య ఆధార్ సంఖ్యతో అనుసంధానం చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ న్యూఢిల్లీలో - కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, శాసన విభాగం కార్యదర్శులు, భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారితో ఈరోజు జరిపిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. UIDAI – కమిషన్ సాంకేతిక నిపుణుల మధ్య సాంకేతిక సంప్రదింపులు త్వరలో ప్రారంభమవుతాయని ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్నికల పరంగా చిరకాలంగా ఎదురవుతున్న సవాళ్లను పరిష్కరించేందుకు ఎన్నికల కమిషన్ అనే క చర్యలు తీసుకుంటోంది. నకిలీ ఓటర్ ఐడి సమస్యను మూడు నెలల్లో పరిష్కరించడం, క్షేత్రస్థాయిలో పనిచేసే రాజకీయ బూత్ లెవెల్ పోలింగ్ కౌంటింగ్ ఎన్నికల ఏజెంట్లకు - శిక్షణ అందించి వారి విధి నిర్వహణ, సామర్థ్యం పెంచడం మొదలైన అనే క లక్ష్యాలతో ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుంది. అలాగే భవిష్యత్తులో పోలింగ్ బూత్ ల వద్ద పొడవాటి క్యూ లైన్లు లేకుండా నివారించేందుకు ప్రతి పోలింగ్ బూత్ లో 12 వందలకు మించి ఓటర్లు లేకుండా చూస్తామని ఎన్నికల సంఘం ప్రకటించింది.

NSD

## NAGPUR VIOLENCE

మహారాష్ట్ర లోని నాగ్ పూర్ లో గత రాత్రి రెండు వర్గాల మధ్య జరిగిన హింసాత్మక ఘర్షణల విషయంలో ఈరోజు పరిస్థితి అదుపులోకి వచ్చింది. నాగ్ పూర్ పోలీస్ కమిషనర్ డాక్టర్ రవీందర్ సింఘాల్ సెంట్రల్ నాగ్ పూర్ లోని మహాలా ప్రాంతంలో 11 ప్రదేశాల్లో కర్ఫ్యూ

విధించారు. రక్షణ శాఖ మంత్రి చంద్రశేఖర్ బవాంఖులే ఈరోజు హింస జరిగిన ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... నిన్న జరిగిన రాళ్ల దాడిలో ఐదుగురు వ్యక్తులతో సహా 33 మంది పోలీసులు గాయపడ్డారని, 45 వాహనాలను దుండగులు తగలబెట్టారని తెలిపారు. ఈ ఘర్షణలకు సంబంధించి 48 మందిని అరెస్ట్ చేసినట్లు, నాగ్ పూర్ పట్టణంలో పరిస్థితి అదుపులోనే ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఇదిలా ఉండగా, ముంబైలో జరుగుతున్న మహారాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశంలో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ నాగ్ పూర్ హింసాత్మక ఘటనలపై ఒక ప్రకటన చేస్తూ... ఈ హింసాత్మక ఘటనల్లో ముగ్గురు డిసీపి అధికారులు గాయపడ్డారని, పోలీస్ సిబ్బందిపై దాడి చేసిన ఎవ్వరిని వదిలిపెట్టబోమని అన్నారు.

**NSD**

## RS-LOANS

ప్రభుత్వ రంగ బ్యాంకులు 2 లక్షల 27 వేల కోట్ల రూపాయల విలువైన మాఫీ చేసిన రుణాలను వసూలు చేశాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈరోజు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి... 2022-23 సంవత్సరంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు మాఫీ చేసిన రుణాల వసూళ్లు 35 వేల కోట్ల రూపాయలకు చేరుకున్నాయని చెప్పారు. రుణాలు తిరిగి చెల్లించని వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని, అయితే రుణాల వసూళ్లు అనేది నిరంతరం కొనసాగే ఒక ప్రక్రియ అని అన్నారు.

**సౌండ్ బైట్ ... సీతారామన్**

NSD

**SC BILL:**

తెలంగాణ షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ బిల్లు 2025ను తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఈరోజు ఆమోదించింది. రాష్ట్రంలో మూడు ప్రధాన వర్గాలు ఆధారంగా ఎస్సీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని బిల్లులో ప్రతిపాదించారు. సుదీర్ఘమైన SC వర్గీకరణ పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయార నీ, ఎన్నో ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్న చారిత్రాత్మకమైన సందర్భం ఇది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

దళితులకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోంద  ని సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే వర్గీకరణకు అనుకూలంగానే శాసనసభలో తీర్మానం చేశామనీ, ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలను ప్రభుత్వం ఖచ్చితంగా ఆదుకుంటుంద ని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

**సౌండ్ బైట్ ... రేవంత్ రెడ్డి**

ఈ బిల్లును రాష్ట్ర శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టింది బిల్లు నేపథ్యం లక్ష్యం గురించి చర్చని ప్రారంభిస్తూ ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ ఎస్సీ వర్గీకరణకు సంబంధించి గత ఏడాది ఆగస్టులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేసేందుకు తక్షణ చర్యలు తీసుకుందని చెప్పారు. అణచివేతకు గురైన వర్గాల గత నాలుగు దశాబ్దాల ఆకాంక్ష దీనితో నెరవేరుతోందని ఇది చారిత్రాత్మకమైన రోజు అని ఆయన అన్నారు ఈ లక్ష్య సాధన కోసం తమ ప్రాణాలు అర్పించిన వారికి ఆయన నివాళి అర్పించారు.

MSL

**IMD-WEATHER**

ఒడిస్సా లో అక్కడక్కడా, సముద్రతీర ప్రాంతాల్లో ఉన్న గుజరాత్, కొంకణ్, గోవా, ఉత్తర కర్ణాటక లలో ఈరోజు వడగాల్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలియజేసింది. ఈశాన్య రాష్ట్రాల్లోను, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్, కేరళ, మాహే, దక్షిణ కర్ణాటక ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది.

**NSD**

**PM - SPECIAL OLYMPICS**

ఇటలీ లోని టూరిన్ లో జరిగిన ప్రత్యేక ఒలంపిక్స్ వరల్డ్ వింటర్ గేమ్స్ లో పాల్గొన్న భారత బృందాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కలుసుకుని అభినందనలు తెలిపారు. ఈ ప్రత్యేక ఒలంపిక్స్ లో 33 పతకాలు సాధించి దేశానికి ఘన కీర్తి సాధించి తెచ్చారని, వీరిని చూసి దేశం గర్విస్తోందని నరేంద్రమోదీ ఒక సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు.

**NSD**

**SLBC:**

తెలంగాణ, నాగర్ కర్నూలు జిల్లా దోమల పెంట వద్ద ఎస్ ల్ బీ సీ సొరంగంలో చిక్కుకున్న మరో ఏడుగురు కార్మికులను కనుకునేందుకు ఈ రోజు 25వ రోజున సహాయ బృందాలు సమన్వయంతో వేగవంతంగా పనిచేస్తున్నాయి . విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ , జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ , జిల్లా పోలీస్ సూపరిం టెండెంట్ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ ఈరోజు టన్నెల్ కార్యాలయంలో సీనియర్ సహాయ బృందాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు కేరళ నుంచి వచ్చిన కేడవర్ డాగ్ స్క్వాడ్ ఉదయం సొరంగంలోకి ప్రవేశించి ఘటన స్థలంలో ఉన్న వారిని గుర్తించేందుకు ప్రయత్నిస్తోందని చెప్పారు.

పిటిసి, నాగర్ కర్నూల్

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**LS-PM:**

Prime Minister Narendra Modi today asserted Maha Kumbh in Prayagraj has reflected spirit of rising India and entire world witnessed the power of the country. He added that unity in diversity is a speciality of India, which was experienced during the recently concluded Maha Kumbh. Making a statement in the Lok Sabha on Maha Kumbh, Modi said when the entire world is going through challenging times, the grand show of this unity is the country's biggest strength. He underlined the need to continue enriching this speciality of unity in diversity.

**GAURAV EP-I 18.03.2025**

**EVE. CEC MEET-VOTER ID AADHAAR**

The Election commission has decided that the linking of voter ID with Aadhaar will be done as per the provisions of Article 326 of the constitution, and various sections of the Representation of the People Act, 1950 and in line with the Supreme Court judgments. This decision was

taken during the meeting held by Chief Election Commissioner Gyanesh Kumar with secretaries from the Home Ministry, the Legislative Department, and the CEO of UIDAI in New Delhi today. In a statement, the Election commission mentioned that technical consultations between the Unique Identification Authority of India-UIDAI and the technical experts of the Commission are going to begin soon. The Election Commission has initiated a series of proactive measures to tackle long standing electoral challenges. Key initiatives include resolving duplicate voter ID issues within the next three months and training field-level political agents-such as booth-level, polling, counting, and election agents-on their critical roles. Additionally, to alleviate long queues at polling booths, the Election Commission has announced that no polling booth in the future will have more than 1,200 electors.

**<><>AMAN/PALLAVI/1801 HRS**

**PM - SPECIAL OLYMPICS**

Prime Minister Narendra Modi today met and lauded the performance of the Indian contingent that participated in the Special Olympics World Winter Games in Turin, Italy. In a social media post, the Prime Minister said that he is proud of the Indian contingent, which clinched 33 medals in the Special Olympics, bringing glory to the nation. Mr. Modi also congratulated the contingent on their accomplishments.

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heat wave conditions at isolated places over north interior Odisha today. Places over coastal Gujarat, Konkan, Goa, and North Interior Karnataka can experience hot and humid weather throughout the day. The weather department predicted thunderstorms and lightning over northeastern states today. Parts of Odisha, Tamil Nadu, Puducherry, Karaikal, Kerala, Mahe, and South Interior Karnataka can also experience thunderstorms and lightning.

**RS-LOANS**

Union Finance Minister Nirmala Sitharaman has said that Public Sector Banks have made the recovery of written off loans worth over two lakh 27 thousand crore rupees. Replying in the Rajya Sabha today, the Finance Minister said, recovery of written off loans by the Public Sector

Banks has gone up to the level of over 35 thousand crore rupees in the year 2022-23. She stressed that defaulters do not escape from the consequences and recovery of loans is an on-going process.

**NAGPUR VIOLENCE WITH V/C**

In Maharashtra, the situation is under control after the violent clashes between two groups in Nagpur last night. Nagpur Police Commissioner Dr. Ravinder Singal imposed curfew in 11 areas of Nagpur under City Police Jurisdiction including the violence hit Mahala area of Central Nagpur. The Guardian Minister Chandrashekhar Bawankule also inspected the violence affected areas this morning. While interacting with Media, he informed that about 33 police personnel were hurt during stone pelting while 5 people sustained injuries. About 45 vehicles were burnt in the central area of the city. Nagpur police have detained 48 people in this incident. Bawankule said that the law and order situation is under control in Nagpur city. Meanwhile, Chief Minister of Maharashtra Devendra fadnavis has made a statement in the ongoing budget session of Maharashtra legislature in Mumbai about the Nagpur violence. He said three officials of DCP rank were injured in these violent clashes and nobody will be spared for attacking the police personnel.

**SLBC:**

Rescue teams are working in coordination to expedite relief operations at the SLBC tunnel accident site to locate seven more workers trapped in tunnel at Dommalpenta in Nagarkurnool district today. Special Chief Secretary for Disaster and Management Arvind Kumar, District Collector Badawat Santosh and District Police Superintendent Vaibhav Gaikwad Raghunath held a review meeting with senior relief team officials at the SLBC Tunnel Office on 25th day. During the meeting, officials informed that a cadaver dog squad from Kerala entered the tunnel this morning to locate those trapped in the accident site. They reviewed the ongoing rescue operations and provided suggestions to enhance the speed of the relief efforts. The officials explained that the platform parts of the tunnel boring machine (TBM) are being cut rapidly, and soil removal around TBM is progressing at double speed. Rescue teams are working 24 hours a day to ensure swift progress. The Geological Survey of India (GSI) inspected the accident site, analyzing underground conditions such as geological

structure, ground level changes, soil brittleness, and water flow impacts, an official statement said.

## SC BILL:

The State Assembly has taken up the Telangana Scheduled Castes (Rationalisation of Reservations) Bill 2025 for discussion. The Bill proposed to implement reservations for the SCs on the basis of three major groups in the state. The government has introduced the Telangana Scheduled Castes (Rationalisation of Reservations) Bill 2025 in the State Legislative Assembly. Initiating discussion on the aim and back ground of the Bill, Health Minister Damodara Rajanarasimha said the government has taken immediate steps to implement judgement of the Supreme Court during August last year on classification of Scheduled Castes for reservations. He said it is the historic day as the four decade old dream of disadvantage communities became true.

**(Sound bite- Raja)**

He paid tribute to those who sacrificed their lives for this cause. Irrigation Minister and Chairman of the Cabinet Sub-Committee of the SC Categorisation said all parties have unanimously supported the SC categorisation. The Bill proposed three categories within the Scheduled Castes.

**(Soundbyte- Uttam Reddy)**

As per the Ministers, the State has 59 communities of SCs with over 52 lakh population. The most backward 15 communities with over one lakh population to get 1 per cent reservations under category-A, while under B category 18 communities with 32 lakh population will get 9 per cent reservations and remaining communities will get 5 per cent reservation under Category C. The debate is underway in the assembly.